www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు: ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

| సంపుటి : 13 | సంచిక :323 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10 మంగళవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 323 | Rangareddy | Editor : Yela.Purushotham | 10 Tuesday, February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



## అడుగడుగునా ఆక్రమణలు.... ముందుకు

# సాగని విస్తరణ పనులు

### శంషాబాద్ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు విచ్చలవిడిగా ఫుట్ పాత్ స్థలాల ఆక్రమణలు

- నత్తకు నడక నేర్పుతున్న శంషాబాద్ - షాబాద్ రోడ్డు విస్తరణ పనులు
- రోడ్డు విస్తరణ పనులు పూర్తికాక ట్రాఫిక్ సమస్యలతో వాహనదారుల అవస్థలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ కక్కడ ఫుట్ పాత్ స్థలాల ఆక్రమణల కారణంగా రోడ్డు విస్తరణ పనులు ఒక అడుగు ముందుకు..... రెండడు గులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. ఆక్రమణ ల కారణంగా మూడేళ్లు దాటినా శంషాబాద్ - షాబాద్ రోడ్డు విస్తరణ పనులు పూర్తిగా కాకపోవడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాల్లగూడ మీదుగా షాబాద్ వర కు ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 అడుగులతో విస్తరిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది.కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రోడ్డు విస్తరణ పనులకు ప్రభు త్వం పచ్చ జెండా ఊపినప్పటికీ మూడేళ్లు దాటుతున్నా రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. శంషా బాద్ ఆర్టీసీ బస్టాండు నుండి మొదలుకొని రాల్లగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ అక్రమా ర్కులు ఫుట్పాత్ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. నిబంధనల ప్రకారం రోడ్డు నుండి సెట్ బ్యాక్ తో నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా నూటికి 90 శాతం మంది రోడ్డు నుండి సెట్ బ్యాక్ కాకుండానే రోడ్డుకు ఇరువైపులా కమర్షియల్ భవనాల ను నిర్మించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు ఇరువైపులా కమర్షియల్ భవనాలను నిర్మించడంతో పాటు ఫుట్ పాత్ స్థలాలను సైతం దర్జాగా ఆక్రమించు కొని తాత్కాలిక నిర్మాణాలను చేపట్టారు. కొందరైతే ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని అండర్ గ్రౌండ్ సెల్లార్లకు ర్యాంపులు, మెట్లు నిర్మించారు. దీంతో శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాల్లగూడ వరకు నిరంతరం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది జనం బతుకుదెరువు కోసం శంషాబాద్ ప్రాంతానికి వలస వస్తున్నారు. దీంతో శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టడంతో రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ఆక్రమణల పర్వం పై అధికారులు చర్యలు తీసుకోకపోతుండడంతో రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా ప్రస్తుతమున్న విద్యుత్ స్తంభాల తొలగింపు ఆలస్యం అవుతుండడం వల్ల కూడా రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇప్పటికైనా స్పందించి శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డులో ఆక్రమణలను తొలగించి విస్తరణ పనులను పూర్తిచేయాలని శంషాబాద్ ప్రజలు కోరుతున్నారు.





## పార్లమెంటుకు తాళం వేయండి రాజనాల శ్రీహరి డిమాండ్

**వరంగల్ ఫిబ్రవరి 9 (నగరనిజం న్యూస్)** పార్లమెంటు రాహుల్ గాంధీ ప్రసంగిస్తున్న సమయంలో మైక్ కట్ చేసి బయటకు పంపించడం అప్రజాస్వామికం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు .సోమవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత నోర్లు ముగిస్తున్నారు అఖిలేష్ యాదవ్ మరియు చాలామంది ప్రతిపక్ష నేతల నోరులు మూయిస్తున్నారు బిజెపి ఎంపీల మాట స్పీకర్ వింటున్నాడు స్పీకర్ తన బాధ్యత భారత రాజ్యాంగం వ్యతిరేకిస్తున్నాడు అని వెంటనే పార్లమెంటు మాట్లాడే అవకాశం రాహుల్ ఇవ్వాలని దేశ రాష్ట్ర ప్రజల సమస్య లను ప్రశ్నించాలి అని లేని పక్షంలో పార్లమెంటుకు తాళం వేయాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్



జహీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు....

## 11న స్థానిక సెలవు

- జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం :** వికారాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికలు 2026 పోలింగ్ దినం మరియు సంబంధిత తేదీలకు సెలవుల ప్రకటన వివరాలు కలెక్టర్ తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ పకారం, వికారాబాద్ జిల్లాలోని (04) మున్సిపాలిటీలకు 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ 11న(బుధవారం) జరగనుంది.ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఎన్నికల ప్రాంతాల్లోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్రింది విధంగా సెలవులు ప్రకటించబడుతున్నాయి:పోలింగ్ దినం 11నఎన్నికల ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ప్రజా సెలవు ప్రకటించబడింది.చెల్లింపు సెలవు (పైడ్ హాలిడే)ఎన్నికల ప్రాంతాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు, సంస్థానాలు, ఫర్మలకు చెల్లింపు సెలవు ప్రకటించబడింది, తద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు.పోలింగ్‌కు ముందు రోజు 10 నఎన్నికల ప్రాంతాల్లోని మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయాల్లో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించబడింది.కౌంటింగ్ దినం (13.02.2026):కౌంటింగ్‌కు ఉపయోగించే భవనాలకు నీగోతిబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్,1881 ప్రకారం స్థానిక సెలవు ప్రకటించబడింది.పై సెలవులు ఖాదీ ఎన్నికలు2026కు సంబంధించిన ఎన్నికల ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయి.సంబంధిత అధికారులు పై ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ ఆదేశించారు.

## బిజెపికి ఓటేయండి ఎనికె పల్లి 9వ వార్డును అభివృద్ధి చేసుకుందాం

- ఎనికె పల్లి 9వ వార్డు బిజెపి అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్.



**మొయినాబాద్,ఫిబ్రవరి 09 (నగర నిజం):** ఎనకపల్లి 9వ వార్డు బిజెపి అభ్యర్థిగా ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ను పువ్వు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనికె పల్లి 9వ వార్డు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ను మున్సిపల్ ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు దేశంలో అభివృద్ధి నడిపిస్తున్నది బిజెపి పార్టీ అని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి లో భాగంగా ఎంకేపల్లి 9వ వార్డు నుంచి పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లకు కోరారు తనను గెలిపిస్తే ఎన్కెపల్లి 9వ వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు ప్రజలు ఆదరించి అభిమానించి పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు ప్రజలకు అండగా ఉంటానని మీ సేవకునిగా ప్రజా చేసే భాగ్యం కల్పించాలని పేర్కొన్నారు మీలో ఒక్కడిగా అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

## కారు గుర్తుకు ఓటు వేసి సురేష్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి.




**మొయినాబాద, ఫిబ్రవరి 09 (నగర నిజం):** ఎనికె పల్లి 9 వ వార్డు కౌన్సిలర్ గా సురేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన హోటలర్తో మాట్లాడుతూ ప్రజాసేవే నా లక్ష్యం ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరుచున్నారు టిఆర్ఎస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమైందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు విసుకు చెందుతున్నారని అన్నారు అవకాశం ఇస్తే 9వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కారు గుర్తుకు ఓటు వేసి సురేష్ యాదవ్ గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు అభివృద్ధి సాధ్యమని అన్నారు

## 1వ వార్డ్ బీజేపీ అభ్యర్థి యువ నాయకులు శివకుమార్ విజయం ఖాయం



**నగర నిజం ఫిబ్రవరి 09** సంగారెడ్డి జిల్లా పటాన్ మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కంజర్ల 1వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఈ క్రమంలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి యువ నాయకులు ఇంద్రిపేట శివకుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల వద్దకు చేరుకుంటున్నారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, బీజేపీ అభ్యర్థిగా తన విజన్‌ను వివరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, చిన్న కంజర్ల ప్రాంతంలో మౌలిక సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోందని, తాను గెలిచిన వెంటనే తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, గత పాలకుల నిర్లక్ష్యంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు గట్టి మద్దతు ఇస్తున్నారని, 1వ వార్డులో బీజేపీ విజయం ఖాయమనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఈశ్వర్, రాజ్ కుమార్, సాయి కుమార్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా చిన్న కంజర్ల 1వ వార్డులో బీజేపీ అభ్యర్థి ఇంద్రిపేట శివకుమార్ ప్రచారం ప్రజల్లో విశేష స్పందనను రాబట్టడంతో, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆయన గెలుపుపై బీజేపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## గణితంలో ఆర్.సుహాసినికి పీహెచ్.డీ.



**నగర నిజం ఫిబ్రవరి 09** సంగారెడ్డి జిల్లా గణితంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ)ని విజయవంతంగా పూర్తిచేసిన డాక్టర్ ఆర్. సుహాసినిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అభినందించింది. 'నానోపార్టికల్స్ తో కూడిన సాగే షీటుపై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) మైక్రోపోలార్ ద్రవ ప్రవాహంపై ఒక సంఖ్యా అధ్యయనం' అనే శీర్షికతో ఆమె పరిశోధన చేసినట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇది న్యూటోనియన్ కాని ద్రవ గతిశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ దృగ్విషయాల అధ్యయనానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ పరిశోధన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు మార్గదర్శనంలో నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం మాగ్నెటో-మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ప్రవాహంపై వివిధ భౌతిక పారామితుల ప్రభావాలను విశ్లేషించడానికి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించిందని, ధృవీకరించిన ఫలితాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సాహిత్యంతో దగ్గరగా ఉన్నాయన్నారు. డాక్టర్ సుహాసిని విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీకి అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులు తదితరులు ఆమెను హృదయపూర్వకంగా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన పుర ప్రచారం

- ముగిసిన పుర ప్రచారం
- ఎన్నికల నియమావళిని ఎవరు ముల్లంగించొద్దు
- సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం** :వికారాబాద్ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల నిబంధనలు మరియు ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం (సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అలాగే, సైలెన్స్ పీరియడ్ సమయంలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్భయ వాతావరణంలో జరగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగింది అని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు, అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా కోరారు.

## ప్రజా సేవే నా లక్ష్యం.. గ్రామ వికాసమే నా సంకల్పం

- మీ ఇంటి బిడ్డగా ఆదరించండి.. అండగా ఉంటా
- ఖానాపూర్ 10వ వార్డు అభ్యర్థి దొంతరమోని భార్గవి రాజు
- ఖానాపూర్ 12వ వార్డులో ఇంటింటా విస్తృత ప్రచారం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) :** ఖానాపూర్ 10వ వార్డు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అని, ఆదరించి గెలిపిస్తే గ్రామా అభివృద్ధికి కృషి చేస్తానని 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దొంతరమోని భార్గవి రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఖానాపూర్ 10వ వార్డు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని అభ్యర్థి భార్గవి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని 10వ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ప్రజల కష్టాలు తొలగించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యమిచ్చి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 10వ వార్డు అభివృద్ధికి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఖానాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల రాజేందర్, సంజీవ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అజిత్ నగర్ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సన్వల్లి అమరేందర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి



**మొయినాబాద్,ఫిబ్రవరి 09 (నగర నిజం):** మొయినాబాద్ మున్సిపాలిటీ లో అజిత్ నగర్ ఐదో వార్డులో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సన్ వల్లి అమరేందర్ రెడ్డి ని చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఇందులో భాగంగా మాట్లాడుతూ పని చేసే వారిని గెలిపించాలని కోరారు అభివృద్ధిలో నిస్వార్ధంగా పనిచేస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో బాగున్నాయని పేర్కొన్నారు 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా చేతి గుర్తుకు ఓటు వేసి అమరేందర్ రెడ్డిని గెలిపిస్తే ఐదో వార్డులో ఉన్న వారికి ఆర్థిక సహాయంగా ఆడపిల్ల పెండ్లికి 51.000 రూపాలు. ఆడపిల్ల పుడితే 11.016 రూపాయలు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ యూనిఫామ్ షూ సాక్స్ తో పాటు స్టేషనరీ సంబంధించిన నోట్బుక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిస్తానని తెలిపారు అదేవిధంగా ఐదో వార్డులో అంతట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు ఎన్నో కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు చేపట్టడం జరిగిందని అన్నారు మున్సిపల్ కౌన్సిలర్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నుంచి అమరేందర్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెరుగుతుంది





- నాటిన మొక్కలు జీవించేలా సంరక్షణ చర్యలు చేపట్టాలి
- మహేశ్వరం ఎంపిడిఓ శైలజ

**మహేశ్వరం,ఫిబ్రవరి 09, (నగరనిజం)**నర్సరీల ద్వారా గ్రామాలలో పచ్చదనం పెరిగి ఆహ్లాదకరంగా మారుతాయని మహేశ్వరం ఎంపీడీవో శైలజ పేర్కొన్నారు. మహేశ్వరం మండలం సుభాన్ పూర్ కల్వకోల్ గ్రామాలలోని నర్సరీలతో పాటు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న నర్సరీల పురోగతి, మొక్కల సంరక్షణ, నీటి సదుపాయాలు, కూలీల హాజరు వంటి అంశాలను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని, ప్రతి పనిలో కూలీలకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాలని ఎంపీడీవో శైలజ సూచించారు. అలాగే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నాటిన మొక్కలు జీవించి ఉండేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్లకు సూచించారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల పాలిట కల్పతరువు పిఆర్‌టియు





- పి ఆర్ టి యు ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు
- పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం** :ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు సంఘం కల్పతరువు వంటిదని పి ఆర్ టి యు టీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని పి ఆర్ టి యు వ్యవస్థాపకులైన కీ.శే. సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పి ఆర్ టి యు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘం ఆవిర్భావం ఉపాధ్యాయ చరిత్రలో కీలక మైలురాయి అన్నారు. 52 సం వత్సరాలుగా అనేక పోరాటాలు, ఉద్యమాల ద్వారా పలు జి.వో లు సాధించి నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరిరక్షణకు పి ఆర్ టి యు సంఘం పనిచేస్తూ మేటి సంఘంగా ఎదిగిందని పేర్కొన్నారు. మేటి సంఘం అయిన పి ఆర్ టి యు లో కొనసాగడం ఉపాధ్యాయులందరికి గర్వకారణం అని అలాంటి సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు టీఎస్ వికారాబాద్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షులు సతీష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి రాఘవేందర్,ధారూర్ మండల అధ్యక్షుల శ్రీనివాస్,పూడూర్ మండల శాఖ అధ్యక్షులు శివకుమార్ ,నవాబు పేట్ మండల అధ్యక్షులు ముస్తఫా, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి,రవీందర్ రెడ్డి ,అంజిలయ్య,నర్సింలు,జిల్లా బాధ్యులు అశోక్,కేదర్ నాథ్, వెంకట్ రెడ్డి,చంద్రమౌళి,జలీల్ ,మహేందర్ ,వెంకట్ రెడ్డి, పాండురంగారెడ్డి ,వికారాబాద్ మండల అసోసియేట్ అధ్యక్షులు ఇబ్రహీం,గోపాల్ ,మండల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్

# వడ్డెర బస్తీ దుస్థితి మారాలంటే.. సీపీఐ(ఎం)ను గెలిపించండి





- డబ్బులకు ఆశపడి విలువైన ఓటు అమ్ముకోవద్దు
- పోరాటాల గడ్డ ఇబ్రహీంపట్నంలో.. బోడ సామేల్ ను గెలిపించాలి
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రోలోభాలు నమ్మొద్దు
- బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు డీజీ నరసింహారావు
- గెలుపు దిశగా.. దూసుకుపోతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి బోడ సామేల్
- 12వ వార్డులో అభ్యర్థికి మద్దతుగా విస్తృతమైన ప్రచారం, రోడ్ షో, ర్యాలీ

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) :** గత ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నా వడ్డెర బస్తీ దుస్థితి మారాలంటే.. సీపీఐ(ఎం) అభ్యర్థి బోడ సామేల్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు డీజీ నరసింహారావు అన్నారు. ప్రజా పోరాటాల కోసం అనునిత్యం పనిచేసే సీపీఐ(ఎం) నాయకులను గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీ నాయకులు కేవలం ఎన్నికలప్పుడు కనిపించే నాయకులు మాత్రమేనని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ 12వ వార్డులో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన అభ్యర్థి బోడ సామేల్ కు మద్దతుగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, రోడ్ షో, ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ.. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా వడ్డెర బస్తీలో ఏర్పాటు చేసిన రోడ్డు షోలో పార్టీ సీనియర్ నాయకులు డీజీ నర్సింహ రావు మాట్లాడుతూ... కమ్యూనిస్టులు గెలిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కౌన్సిల్ లో ఒక్క ఎర్రజెండా బిడ్డ ఉంటే 100 మందితో సమానమని భావించారు. ప్రజా సమస్యల పట్ల ఎంతో అవగాహన కలిసిన వ్యక్తి బోడ సామేల్ అన్నారు. పనిచేసే నాయకులకు ఓటు వేయాలన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం పోరాటాల గడ్డ అని, ఆ పోరాటాల ఫలితంగానే ఇక్కడ ప్రజలకు ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి వందలాది మంది పేదలకు భూములు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఏమి చేయకుండా ఆ పార్టీలోనే గ్రూపులుగా ఏర్పడి ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఆరోపణలు చేసుకుంటున్నారే తప్ప ప్రజల సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోయాయని, గత పాలకవర్గం వీటి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థకు మంగళం పాడారని, మురికి నీరు కాలువలలో ప్రవహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కల్లిబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మతవాదాన్ని ముందు తెస్తూ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులు, కష్టజీవులు, పేదల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ నిలబడాలన్నారు. శ్రామిక వర్గాల కోసం పుట్టిన పార్టీ ఎర్రజెండా పార్టీ అని అన్నారు. కేవలం ఎర్రజెండాతోనే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. కావున 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి బోడ సామేల్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

### ఆదరించండి.. వడ్డెర బస్తీ రూపురేఖలు మరుస్తా..అభ్యర్థి బోడ సామేల్

ఆదరించి... గెలిపిస్తే 12వ వార్డును సస్యశ్యామలం చేస్తానని సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి బోడ సామేల్ ఓటర్లను అభ్యర్థించారు. గతంలో గెలిచిన నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప, వార్డుకు చేసిందేమీ లేదన్నారు. ఏ నాయకుడు వడ్డెర బస్తీని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తనకు ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని గెలిపిస్తే వాటన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డబ్బులకు, మద్యానికి లొంగకుండా నీతి, నిజాయితీగా సేవచేసే వారికి అవకాశం కల్పించాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కావున సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి.. తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందుకూరి జగన్, దుబ్బాక రామచందర్, భాస్కర్, డి.జగదీష్, ఏర్పిల నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, డి.కిషన్, సీహెచ్.బుగ్గరాములు, అలంపల్లి నర్సింహ, రావుల జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, గోరింకెల నర్సింహ, పి.జగన్, జన విజ్ఞాన వేదిక నాయకులు పురుషోత్తం, ఐద్వా నాయకురాలు మస్కు అరుణ, విజయమ్మ, సీనియర్ నాయకులు వెంకటేష్, ప్రకాష్ కారత్, శంకర్, అలంపల్లి జంగయ్య, చందూనాయక్, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

- 3వ వార్డులో స్వప్న మహేష్ యాదవ్ విజయకేతనం ఖాయం





**నగర నిజం ఫిబ్రవరి 09** సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార పర్వం సోమవారంతో ముగిసింది. ప్రచారానికి చివరి రోజు కావడంతో 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎంబరి స్వప్న మహేష్ యాదవ్ తన ప్రచారంలో జోరు పెంచారు.వార్డువ్యాప్తంగా భారీ పాదయాత్ర నిర్వహించి, ఓటర్లను కలిసి కాంగ్రెస్ విజయవకాశాలను సుస్థిరం చేసుకున్నారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే తన విజయం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం నుంచే వార్డులోని గల్లీ గల్లీలో కాంగ్రెస్ శ్రేణులు సందడి చేశాయి. స్వప్న మహేష్ యాదవ్ గడపగడపకూ వెళ్లి, స్థానిక ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారంటీలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఆమె చేసిన ప్రసంగాలకు మహిళలు, యువత నుంచి విశేష స్పందన లభించింది.అభివృద్ధికి చిరునామాగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించడానికి వార్డు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నాపై నమ్మకంతో గెలిపిస్తే, 3వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను.ప్రచారం ఆఖరి రోజున కనిపించిన జనసందోహం కాంగ్రెస్ గెలుపును ఖాయం చేసిందని స్థానిక నాయకులు విశ్లేషిస్తున్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలి

- జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో నగర నిజం** మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు స్పష్టం చేశారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగనున్న నాలుగు మున్సిపాలిటీ ఎన్నికలు సాఫీగా జరగాలనన్నారు.ఏవైనా ఎన్నికల నిర్వహణ పనులు పూర్తి కాకపోతే ఈ రోజు పూర్తి చేసి,రేపు ఉదయం 9 గంటల వరకు ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాశీలో రిపోర్ట్ చేయాలన్నారు.ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి మార్గనిర్దేశనం చేయాలన్నారు.ఆర్వోలు, జోనల్ అధికారులు ఎన్నికల వస్తూ సామాగ్రిని పరిశీలించుకొని,పోలీస్ సంబంధిత ఎస్కార్ట్ వాహనం తో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలన్నారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి పత్రాలను నింపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం:** వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ జి. రవి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న వికారాబాద్, తాండూర్, కొడంగల్, పరిగి మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,డి ఇ ఓ రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం, అమలులోకి 48 గంటల నిశ్శబ్దకాలం, ప్రలోభాలు ప్రారంభం

**హైదరాబాద్,నగరనిజం:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారా నికి సోమవారం 5గంటలతో తెరపడింది. గల్లీగల్లీల్లో మా రుమోగిన మైకులకు తెలంగాణ రా ష్ట్ర ఎన్నికల సంఘం తాళం వేసింది. దీంతోతెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్ర చారానికి ఎన్నికల సం ఘం విధించిన గడువు కొద్ది సేపటికి ముందే ముగిసింది. ఈరోజు సా యంత్రం 5 గంటలతో ఎన్ని కల ప్రచారంకు ముగింపు పలికడంతో ఎన్నికల సంఘం వి ధించిన పోలింగ్కు ముందు 48 గంటల నిశ్శబ్దకాలం అమ ల్లోకి వచ్చింది.
ఎట్టకేలకు మున్సిపల్ ఎన్నికల ప రిధిలో అన్ని రకాల ప్ర చా రాలపై ని షేధం అమలులోకి రావడంతో ర్యా లీలు, సభలు, ఊరేగింపులకు అ నుమతి లేదని, టీవీ, సినిమా, మ్యూజిక్ షోలు ద్వారా ప్రచారం నిషేధం అమలులోకి రావడం, సోష ల్ మీడియా, మొబైల్ ఫోన్ ప్రచా రాలపై కూడా ఆంక్షలు ఆ రంభమయ్యాయి.

## ప్రజా సేవే నా లక్ష్యం.. 17వ వార్డు అభివృద్ధే తమ ధ్యేయం

- ఆశీర్వదించి.. గెలిపించండి..17వ వార్డు రూపురేఖలు మారుస్తా
- గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది
- 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల జ్యోతి సంతోష్ కుమార్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) :** మీ బిడ్డగా వస్తున్న ఆదరించి... ఆశీర్వదిస్తే మీ సేవకురాలిగా, పిలిస్తే పలికే ప్రజా నాయకురాలిగా ఉంటానని ఇబ్రహీంపట్నం మున్సిపల్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ముత్యాల జ్యోతి సంతోష్ కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ 17వ వార్డులో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యతి ముత్యాల జ్యోతి 17వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని వేడుకుంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిని, పేదలకు అండగా ఉంటానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే 17వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. 17వ వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, 200 యూనిట్ల కరెంట్ తదితర పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. మీ సమస్యలే నా సమస్యగా భావించి వాటిని తీరుస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు, తదితర వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి ఓటర్లు మోసపోవద్దని సూచించారు. మీ అమూల్యమైన ఓటు ‘ హస్తం ‘ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ముత్యాల జ్యోతి సంతోష్ కుమార్ కోరారు.

## ఎనికె పల్లి తొమ్మిదవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీశైలం ను గెలిపించాలని విజ్ఞప్తి



మొయినాబాద్,ఫిబ్రవరి 09 (నగర నిజం): ఎనకపల్లి 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిల్లెల్ల శ్రీశైలం ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింట ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీశైలం ఇంటింటికి తిరుగుతూ అవకాశము ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి శ్రీశైలంను గెలిపించాలని 9వ వార్డ్ అభ్యర్థి శ్రీశైలంవిజ్ఞప్తి చేస్తున్నారు ఈ సందర్భంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మైనాబాదు మున్సిపల్ లోని ఎంకేపల్లి గ్రామంలో 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా జల్లెల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అండగా ఉంటానని పేర్కొంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు తనను గెలిపిస్తే ఐదు సంవత్సరాల కాలంలో మీకోసం చేయనున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెండ్లికి తనవంతు కృషిగా కళ్యాణ లక్ష్మి పేరుతో 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించనున్నట్లు సూచించారు గర్భిణీ స్త్రీలకు 15000 ప్రమాదవశాత్తు సహజ మరణం గానీ సంభవించినప్పుడు 11000 విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేసేందుకు తానవంతు శాసశక్తులకు విచ్చేస్తానని పేర్కొన్నారు అభివృద్ధి చేసే వారిని గుర్తించి అభివృద్ధిని చేసే వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.

## ఘనంగా 55 వ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల్ ఫిబ్రవరి 09 (నగర నిజం)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పి ఆర్ టి యు టి ఎస్ కార్యాలయంలో ఘనంగా 55వ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యావ్యవస్థ బలోపేతం కోసం పి ఆర్ టి యు కృషిచేసిందని అదేవిధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు సాధించిన ఘనత పి ఆర్ టి యు ది వారన్నారు ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీసు రూల్స్ గాని 010 జీతాలు గాని అప్రెంటిషిప్ రద్దు గాని అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్స్ మెటర్నిటీ లీవ్స్ మరియు చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు సంఘానికి విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు చింతపండు నర్సింగం మానేరు శంకరయ్య జనార్దన్ ల ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర జిల్లా మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు.



# ఒక్కసారి గెలిపించండి.. జీవితాంతం రుణపడి ఉంటా





- **కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు.. ప్రజా సేవ చేస్తా**
- **డబ్బులకు, మద్యానికి ఆశపడి ఓటు అమ్ముకోవద్దు**
- **ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించండి**
- **4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ్రు ప్రవీణ్ కుమార్**
- **4వ వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) : ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి.. గెలిపిస్తే జీవితాంతం రుణపడి ఉంటానని 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ్రు ప్రవీణ్ వార్డు ప్రజలను వేడుకున్నారు. సేవా చేసే భాగ్యాన్ని ఒక్క సారి అవకాశం కల్పించాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ 4వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండ్రు ప్రవీణ్ ఇంటింటా విస్తృత ప్రచారం ప్రచారం నిర్వహించారు. రెండు చేతులు జోడించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థి కొండ్రు ప్రవీణ్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేని 4వ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తమ మొదటి కర్తవ్యమని అన్నారు. వార్డులో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దే విధంగా ప్రోత్సహిస్తానన్నారు. రోజూ సాయంత్రం ట్యూషన్ తరగతులు నిర్వహిస్తామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కౌన్సిలర్ గా ఒక్కసారి అవకాశం కల్పించండి అంటూ వేడుకున్నారు. 4వ వార్డు ప్రజల సమస్యలను, నా వ్యక్తిగత సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డులో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. 4వ వార్డు పరిధిలోని నిరుపేదలు, వెనుకబడిన వర్గాల ప్రజలకు అండగా నిలబడి, వారి పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడమే తమ ఆశయమని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల విషయంలో యువతకు మార్గనిర్దేశం చేస్తానని పేర్కొన్నారు. 4వ వార్డు అభివృద్ధికి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని అన్నారు. వార్డు ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాదేనన్నారు. డబ్బులకు, మద్యానికి ఓటు అమ్ముకోవద్దన్నారు. నీతి, నిజాయితీగా సేవచేసే వారికి అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కొండ్రు ప్రవీణ్ వేడుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలిమి నేడు సర్పంచ్ మంద యాదమ్మ, మొండి గౌరెల్లి మాజీ సర్పంచ్ బండమీది కృష్ణ, టిల్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లా లో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్





- **మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన మీడియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు జెల్లపల్లి నరేందర్**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9 (నగరనిజం ప్రతినిధి):** రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు జెల్లపల్లి నరేందర్ పాలమూరు జిల్లాలో పర్యటించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాడు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పర్యటించిన నరేందర్.... స్థానిక ఎమ్మెల్యే ఎన్నెమ్ శ్రీనివాస్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేందర్.... పాలమూరు జిల్లా లోని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు మహబూబ్ నగర్ లో పర్యటించిన నరేందర్.... ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ నేతలతో భేటీ అయ్యారు. ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నరేందర్.... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా నరేందర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న రెండేళ్ల ప్రజా ప్రభుత్వం పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం పంచాయతీ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని నరేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మను గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా !





- **17వ వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటాం**
- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మడుపు శివసాయి**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 17వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తల్లి మడుపు లక్ష్మమ్మను వార్డు ప్రజలు ఆదరించి.. ఈ నెల11వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే.. అసలు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మడుపు శివసాయి అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు... తన తల్లి లక్ష్మమ్మను వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి తమకు సేవ చేసే అవకాశం కల్పిస్తే.. రాష్ట్రస్థాయిలో తనకు ఉన్న పరిచయాలతో.. ప్రభుత్వ పెద్దలను ఒప్పించి.. ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 17వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి.. సేవలందిస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు ఏ అవసరం వచ్చిన.. అవసరమైతే సొంత నిధులతో అయినా సమస్యల పరిష్కారానికి పాటుపడతానని హామీ ఇచ్చారు. వార్డులో ముఖ్యంగా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర వసతులు కల్పించేందుకు శాయ,శక్తుల కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ మాటకు నమ్మి మోసపోవద్దని సూచించారు. తన తల్లిని ఒకసారి ఆశీర్వదించి ప్రజల సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని వేడుకున్నారు. వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా క్షణాల్లో వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కావున 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తమ తల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. వార్డు ప్రజలంతా నిండు.. మనసుతో చల్లని దీవెనలతో తన తల్లిని ఆశీర్వదించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) :** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందని, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నారని, ఫలితంగా అత్యధిక మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోకి వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి, విద్య, ఉద్యోగాలు, గృహ నిర్మాణం, పెన్షన్లు, మహాలక్ష్మి పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మాత్రమే కాకుండా దేశంలో అగ్రగామి అభివృద్ధి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనతో పాటు కేంద్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసిగిపోయారని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు గణనీయమైన సహాయం చేయలేదని ఆయన విమర్శించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ మరియు మేయర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. చివరగా, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని రాష్ట్ర ప్రజలకు ప్రసన్న కుమార్ శర్మ విజ్ఞప్తి చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE